## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.03.07-2018.**

## లారీతో కారును ఢీకొట్టిన కేసులో నిందితుడికి జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన **క్రైం.నెం.480/2018, సెక్షన్ 279 ఐ.పి.సి.** కేసులో నిందితుడైన శ్రీకాకుళం జిల్లా, టెక్కలి గ్రామానికి చెందిన సంబాన ప్రసాద రావు అలియాస్ ప్రసాద్(51)కు ది.03.07.2018న 1వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున రూ.500/-ల జరిమాని విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ, పాయకాపురానికి చెందిన ముదిమాల మల్లికార్జున రావు వారికి ఉన్నటువంటి ఎపి31బివి979 నెంబరు గల కారులో పాయకాపురం నుంది ది.30.06.2018వ తేది మధ్యహాన్నం తన సోదరుడు సంతోష్ కుమార్‌ను మరియు తాడేపల్లికి చెందిన పెద్దమ్మ పెద్దనాన్నలను ఎక్కించుకుని గుంటూరు తాడేపల్లి వారి ఇంటివద్ద దించి తిరికి వచ్చుచుండగా, వారధిపైన 57వ కానా దగ్గరకు వచ్చు సరికి వారి కారు వెనుక వస్తున్న, పై నిందితుడు ఎపి16టిఇ6280 నెంబరుగల లారీతో అతివేగంగా అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా లారీని నడిపి కారు కుడివైపున రెండు డోర్‌లను డీకొట్టి ప్రమాదానికి కారకుడైనాడు.

జరిగిన ప్రమాదం గురించి బాధితుడు కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా పై నిందితుడు ది.03.07.2018న 1వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున రూ.500/-ల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---